**Revenue (1897) Department.**

ROUTINE SERIES.

**G.O., No.** 1180

**DATED** 22 · June 97

[Despatch Abstract.]

Transferring to the Famine Commr. copies of Proc: of 21-5-97 of a meeting of the inhabitants of Dhone & certain other villages reporting on the condition of the people & cattle affected by the famine.

## BACK PAPERS.

| G.O | No | Department. | Date. | G.O. | No. | Department. | Date. |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

## FURTHER PAPERS.

| G.O. | No. | Department. | Date. | G.O. | No | Department. | Date. |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

# Revenue (1897) Department.

**CURRENT No.** 1207

Government of Madras 21 MAY 97

*From* H. A. Sim. Esq. I.C.S.
Ag. Private Secretary to
H.E. the Governor

*Order* R. No. 1180, d 22.6.97

Transferred to the Famine Commissioner.

Hubbell.

No.

*Dated* 19 May 1897

*Received* 21.5.97

*Registered*

*Enclosures*

~~*Spare*~~ *copies* 5.

SUBJECT.

Transfers the accompanying copies of the proceedings of 10 May 1897 of a meeting of the inhabitants of Ibrone & other villages, reporting on the condition of the people as affected by the famine.

(By order)

To the Famine Commr.

RS 19-6-97

[illegible] 24/6/97

[illegible]

H. Ag Private Secret.

## BACK PAPERS.

| G.O. | No. | Department. | Date. |
|---|---|---|---|
| | | | |

## FURTHER PAPERS.

| G.O. | No. | Department. | Date. |
|---|---|---|---|
| | | | |

Dhone, Ramallakotatk,
Kurnool Dt. 1st May 1897.

Between 6 and 9 P.M. on the above date there was a meeting in the Village Munsif's chavadi in Dhone village to consider the condition of men & cattle suffering from the effects of famine.

About 300 people from Dhone & the neighbouring villages attended the meeting.

M.R.Ry S. Nilakantam Pillai was unanimously proposed to the chair and accepted the honour.

Resolutions passed at the meeting.

1. Many complained that they had no means of livelihood and sought cooly work. It has therefore seemed appropriate that proper employment should be provided for them.

From what these people stated & from a knowledge of local affairs the meeting was of opinion that it would be well to construct a road from Dhone village passing through Kocheruvu and joining the Rampuram road. It is understood that the sanction of Govt. had once been obtained for this work.

The Dhone Railway Station, Pattikonda, Banganapalle, and 40 villages in Ramallakota Tk will derive advantage by

by the construction of this road which will also promote trade.

If this work is not commenced now the ~~poor~~ inhabitants of the villages will ~~suffer from want~~ have no ~~work~~ employment and no bread. Not less than 1500 coolies can be procured. The Collector therefore should be requested to ~~[illegible]~~ have the work commenced.

2. There are some people ~~[illegible]~~ unable to do cooly work & unable to frequent conji depots. The committee of the Famine Relief Charity Fund should be requested to give them pecuniary help.

3. Although the ryots of Dhone village and those ~~[illegible]~~ of villages within a radius of 10 miles have been affected by famine more than 3 instalments of Govt. Kist have been collected from them. Some ryots had to dispose of their cattle & fodder to pay kist. Most people are unable to pay the arrears of assessment. It is understood that demands have been issued from the Tahsildar's office for the collection of these arrears.

The Govt. has suspended the collection of Kist in many villages affected by famine. This meeting therefore regrets that this concession has not been extended to the ryots of these parts and requests the Collr. to suspend the collection of the arrears above referred to

4.



4. Many heads of cattle have died for want of pasture. The few that survived have been sold for very low prices as their masters were unable to maintain them. Some cows were sold at the very low price of as.12 per head.

The Forest rules in regard to the pasture of cattle are rigorous and the following is the opinion of this meeting thereon.

(1). Orders have to be issued allowing ~~permitting~~ ryots the free use of leaves of Margosa & other trees in reserved and unreserved forests.

(2). The Collr's circular dated 12th November 1896 forbids the taking of carts into reserves for the purpose of bringing grass from reserved hills. This circular should be withdrawn as it works great hardship on ryots.

(3). We therefore pray that the Collr. will be pleased to issue favourable orders on the above.

5. Pinjari Madar Sahib and others of Dhone village represented that they sold their cattle & paid Govt. Kist. In Kocheruvu village one Rangadu sold four cows at as.12 a head.

In Dhone village Nagoji sold 5 cows for Rs 8 and Hanumanna sold 7 cows for Rs 12 and it is understood th

by that many more were similarly disposed of for want of pasture.

It is with much mental agony that ryots sold their dearly loved cows to cobblers who kill the animals. This meeting sympathizes with these ryots and again requests the Collr. to render assistance in the manner indicated above in regard to pasture for cattle.

6. It is learnt that about 4 months back certain ryots of Dhone & Kocheruvu applied to the Divisional Officer for loans but to no purpose, and that the Tahsildar wrote to the villagers to say that there was not sufficient security for 13 of the Kocheruvu ryots.

This is an important season for cultivators. If applications for loans are disposed of without delay the ryots can make arrangements for raising loans elsewhere. But it is regrettable to note that after a long delay some should be told that they had not proper security & that no reply should be given to the application of the others. The applicants represent that no enquiry was instituted into the matter. The loss the applicants are



put to in consequence of this is considerable & the Collr. is therefore requested to reconsider these applications and do justice to ryots.

7. About 40 days ago certain sheds belonging to certain ryots of Dhone were burnt down. The village officers wrote to the Tahsildar recommending the grant to the above ryots of free passports for sticks required for renewing the sheds, and it is learnt that no reply has been as yet sent to this. The ryots in question have not only lost their sheds but also their cloths, grain & other things. This meeting therefore is of opinion that a sum of Rs 10 may be given to each of the above individuals from the Famine Relief Charity Fund.

—

Co.
15-6-97.

# కర్నూలు జిల్లా రామళ్ల కోట తాలూక డోన్.

## 1897 సంవత్సరం మేనెల 1 తేది.

క్షామ బాధవల్ల శ్రమపడుతునుండే మనుష్యుల, పశువుల విషయములను యోచించడానకు ఈ దినం సాయంత్రం 6- ఘంటలు మొదలు 9- ఘంటల వరుకు డోను గ్రామం విలేజి మునసబ్ చావిడిలో సభకూడినది.

ఈ సభకు ఈ డోను గ్రామవారున్ను, యితర సమీపగ్రామముల వారున్ను, సుమారు 300 జనులు చేరిరి.

సభికులందరు యేకవాక్యతగా అభిప్రాయపడి ఈ సభకు యస్. నీలకంఠంపిళ్ళెగారిని అగ్రాసనాధిపతిగా యేర్పాటు చేసిరి. వారు అగ్రాసనాధిపత్యమును వహించిరి.

ఈసభలో అయిన తీర్మానములు.

1. కూలి పనులు కావలయునని తమకు జీవనం జరగకుండా నున్నదని అనేకులు మొఱపెట్టిరి. వీరికి తగిన పనులు యేర్పాటు చేయడము యుక్తమని తోచియున్నది.

వీరు చెప్పుకొనే సంగతుల వల్లను, యిచ్చట సందర్భముల వల్లను, డోను గ్రామమునుంచి కొచ్చెరువు మీదుగా, రాంపురం రోడ్డుకు చేరేలాగున రోడ్డు వేయించడము యుక్తమని సభికులు అభిప్రాయ పడిరి. ఈ పని చేయించ వలెనని యింతకుముందు గవర్నమెంటు వారియొక్క వుత్తర్వు అయివుండినట్టు సహా తెలుస్తున్నది.

ఈ రోడ్డు వేయించడమువల్ల డోను రయిల్వేష్టేషనుకు పత్తికొండ, బనగానపల్లె, రామళ్ల కోట తాలూక సుమారు 40 గ్రామముల వారికి అనుకూలము కలగడమునకున్ను, వ్యాపారము వృద్ధి కావడమునకున్ను అనుకూలముగా నుంటున్నది.

మరిన్ని ఈ పని ప్రారంభము చేయించని యెడల యిప్పుడు పనులు లేకుండానున్ను అన్నములేకుండానున్ను శ్రమపడుతునుండే పన్నాలుగు గ్రామాదుల వారికి అనుకూలము కలుగక పోవుచున్నది. సుమారు 1500 జనులకు తక్కువ పడకుండా కూలివాండ్లు చేరుదురు. గనుక ఈపని ప్రారంభించ వలెనని కలెక్టరుగారిని ప్రార్థించ వలెను.

2. కూలిపనిచేయ శక్తిలేనివారును, గంజి దొడ్డికి పోను అనుకూలము లేనివారును కొందరున్నారు. వీరికిగాను ఫామిన్ రిలీఫు చారిటి ఫండులోనుంచి యిచ్చేలాగున ఆ కమిటి వారిని ప్రార్థించ వలెను.

3. డోను గ్రామమున్ను చుట్టు 10మైళ్ళ లోపలవుండే గ్రామములలో క్షామమువల్ల జనులు బాధపడుతూ వుండియు యిట్టిగ్రామముల రయితులవల్ల సర్కారు శిస్తు 3 కిస్తులకుపైగా వసూలు చేసినారు. రయితులు కొందరు పశువులను, మేతను అమ్మి శిస్తుచెల్లించినారు. నిలువవుండే పయికము చెల్లించను చాలా జనులు శక్తిహీనులై యున్నారు. వీరివల్ల పైకము వసూలు చేయడానకు తహశీల్ దార్లవారి ఆఫీసునుంచి డిమాండ్లు వచ్చివున్నవని తెలుస్తూయున్నది.

క్షామబాధ కలిగిన అనేక గ్రామములవారివల్ల సర్కారు శిస్తు వసూలు చేయకుండా నిలిపి యున్నారు. ఈ ప్రాంత్యపు రయితులకు మాత్రము యిట్టిదుర్దశ కలిగినందుకు సభికులు విచారపడుతు బాకీవుండే పయికము వసూలు చేయకుండా నిలపవలెనని కలెక్టరుగారినివేడుకుంటున్నారు.

4. పశువులకు మేత లేకుండా శ్రమపడి అనేక పశువులు మృతిపొందినవి. వాటి ఖామందులు శేషించిన పశువులను, కాపాడలేక హీన క్రయమునకున్ను, వుచితమునకున్ను యిచ్చి వేస్తున్నారు. హీన క్రయమనగా ఒక ఆవును రు. 0-12-0 వెలకు అమ్మినారు.

పశువుల మేత విషయము ఫారస్టు నిబంధనలు ప్రతికూలముగా నున్నవిగనుక, యీసభికుల అభిప్రాయము యేమనగా:—

(I) అడవులలోనుండే రిజర్వు అన్ రిజర్వు భూములలోని వేప మొదలగు చెట్ల ఆకులను రయితులు వుచితముగాను, నిరాటంకముగాను తెచ్చుకోవడమునకు వుత్తర్వు కావలసి యున్నది.

(II) 1896 సంవత్సరం నవంబరునెల 12 తేదీగల కలెక్టరుగారి సర్క్యులరులో రిజర్వు కొండలలోనుంచి, గడ్డి తెచ్చుకోవలెనని రిజర్వులోకి బండ్లు పోకూడదని వున్నది.

అందువల్ల రహితులకు చాలా ప్రయాసగా నుంటున్నది. గనుక రిజర్వు కొండలలోకి బండ్లతోకూడాపోయి గడ్డి తెచ్చుకొనుటకు వుత్తర్వు కావలసియున్నది.

(III) ఈ రెండు సంగతుల గురించి కలెక్టరుగారి దయూరసముగల వుత్తర్వు కావలెనని వేడుకొంటూవున్నారు.

5. సేద్యపు యెద్దులు, మరికొన్ని పశువులు, సొప్ప పీట్లను విక్రయించి సర్కారు పన్ను చెల్లించినామని డోను గ్రామం పింజరి మహరిసాబు, మరికొందరు చెప్పినారు. కొచ్చెరువు గ్రామములో కురబ చిక్కాల రంగడు 0-12-0లకు ఒకటిపంతున నాలుగు పశువులు అమ్మినాడు. మరిన్ని డోను గ్రామం కటికి నాగోజి 5 పశువులను రు. 800లకు, యీతిగ హనుమన్న 7 పశువులను 1200లకు కటికే వాండ్లకు అమ్మినారు. మేత లేకపోవడమువల్ల యిదే ప్రకారమే అనేకులు అమ్మినారని తెలిసినది.

ప్రేమగా సాకుతూ వాటి పాలు తాగుతూ, వాటివల్ల ఆదాయమును పొందుతూవుండిన పశువులను వధచేసి విక్రయించే మాదిగ కటికె జాతివారికి విక్రయించి నష్టపు వానివారి మనస్సుకు యెంత నొప్పి కలిగి వుండవలెనో, దీనికి సభికులు విశేషము విచారపడుతూ పశువుల మేత విషయమై పయిన చెప్పిన ప్రకారము సహాయము కలగ చేయవలెనని పునహా కలెక్టరుగారిని వేడుకుంటున్నాము.

6. క్షామబాధ తీర్చుకొనుటకు సుమారు నాలుగు మాసముల క్రిందట డోను కొచ్చెరువు మొదలగు జనులు డివిజను ఆఫీసరుగారికి లిఖిత రూపకముగా అప్పు దొరకలేదని అందులో 13 రహితులు కొచ్చెరువు కాపరస్థులకు జామీను చాలదని తహశీల్‌దార్లవారు గ్రామస్థులకు వ్రాయించిన వుత్తర్వు ఈ దినము అందినదని తెలుస్తున్నది.

సేద్యము చేయువారికి యిది చాలాముఖ్యమైన కాలముగానున్నది. అప్పు దరఖాస్తులు వచ్చిన వెంటనే ఫయిసలు వుత్తర్వు దొరికివుంటె, ఆ రహితులు యితర విధముగా యేర్పాటు చేసుకోను అనుకూలము వుంటూవుండెను. అటుకాకుండా దీర్ఘకాలము గడిపి కొందరికి మాత్రము జామీను చాలదని జబాబు చెప్పి, మిగత వారికి జబాబు యివ్వకుండా నుండడము వ్యసనకరముగానున్ను, దరఖాస్తు దార్లకు నష్టకరముగానున్ను వున్నది. జామీను చాలదని చెప్పను కారణములు లేవని విచారణ తనిఖీ జరగలేదని దరఖాస్తువాండ్లు చెప్పుచున్నారు. దరఖాస్తు చేసిన కాలమునకున్ను యిప్పటికిన్ని కలిగివుండే ధరల భేదములలోనుండే నష్టము యోచనార్హమై యున్నది. ఈ దరఖాస్తుల విషయము కలెక్టరువారు దయచేసి పునరాలోచన చేసి రహితులకు న్యాయము కలగజేయుదురని సభికులు వేడుకుంటున్నారు.

7 యీ డోను గ్రామములో.

1 యీడిగె గుడ్డిఫకీరు.
2 టంగుటూరి హుశేన్ సాబు.
3 చనిపోయిన యిండ్ల చంచన్న యొక్క మైనరు కొడుకులు.
4 బోయ రాముడు.

వీరలయొక్క కొట్టములు సుమారు 40 దినముల క్రిందట కాలిపోయినవి. తిరిగి కొట్టములు వేసుకొనుటకు, కర్రలకు మాఫీ రాదారీలు యిప్పించవలెనని, గ్రామాధికార్లు తహశీల్ దార్ల వారికి వ్రాసినారని జబాబు రాలేదని తెలుస్తున్నది. వీరికి కొట్టములు, ధాన్యము, గడ్డి, యితర సామానులు కాలిపోయి వుండడమువల్ల నష్టమున్ను శ్రమమున్ను సంభవించినవి. ఇందులో 3వ నంబరు యిండ్ల చంచన్న యొక్క మైనరు కొడుకులుతప్ప మిగత వారు అనేక విధముల శ్రమతో ప్రయత్నపడి కొట్టములు వేసికొన్నారు. అయినా యితర అనానుకూలములు వారికి అతిశయముగా నున్నట్టు తెలుస్తున్నది. బట్టలు యితర అనుకూలములు కలగడానుకు ప్రతి యింటి వారికి రు. 10-0-0 ఈల ప్రకారము ఫామిన్ రిలీఫు చ్యారిటి ఫండు కంపినీవారు దయచేసి యిప్పించడము యుక్తమని సభికులు విన్నవించుచున్నారు.

(sd) యస్. నీలకంటం పిళ్లై,
ప్రెశిడెంటు,
కర్నూలుజిల్లా రామళ్ళకోట తాలూక డోన్.

Sarada Press,—Bellary.

# కర్నూలు జిల్లా రామళ్లకోట తాలూకా డోన్.

## 1897 సంవత్సరం మేనెల 1 తేది.

క్షామ బాధవల్ల శ్రమపడుతునుండే మనుష్యుల, పశువుల విషయములను యోచించుటకై ఈ దినం సాయంత్రం 6- ఘంటలు మొదలు 9- ఘంటల వరకు డోను గ్రామం విలేజి మునసబ్ చావిడిలో సభకూడినది.

ఈ సభకు ఈ డోను గ్రామావారున్ను, యితర సమీపగ్రామముల వారున్ను, సుమారు 300 జనులు చేరిరి.

సభికులందరు యేకవాక్యతగా అభిప్రాయపడి ఈ సభకు యస్. నీలకంఠంపిళ్ళెగారిని అగ్రాసనాధిపతిగా యేర్పాటు చేసిరి. వారు అగ్రాసనాధిపత్యమును వహించిరి.

ఈసభలో అయిన తీర్మానములు.

1. కూలి పనులు కావలయునని తమకు జీవనం జరగకుండా నున్నదని అనేకులు మొఱపెట్టిరి. వీరికి తగిన పనులు యేర్పాటు చేయడము యుక్తమని తోచి యున్నది.

వీరు చెప్పుకొనే సంగతుల వల్లను, యిచ్చట సందర్భముల వల్లను, డోను గ్రామమునుంచి కొచ్చెరువు మీదుగా, రాంపురం రోడ్డుకు చేరేలాగున రోడ్డు వేయించడము యుక్తమని సభికులు అభిప్రాయ పడిరి. ఈ పని చేయించ వలెనని యింతకుముందు గవర్నమెంటు వారియొక్క వుత్తర్వు అయివుండినట్టు సహా తెలుస్తున్నది.

ఈ రోడ్డు వేయించడమువల్ల డోను రయిల్వే ష్టేషనుకు పత్తికొండ, బనగానపల్లె, రామళ్లకోట తాలూకా సుమారు 40 గ్రామముల వారికి అనుకూలము కలగడమునకున్ను, వ్యాపారము వృద్ధి కావడమునకున్ను అనుకూలముగా నుంటున్నది.

మరిన్ని ఈ పని ప్రారంభము చేయించని యెడల యిప్పుడు పనులు లేకుండానున్ను అన్నము లేకుండానున్ను శ్రమపడుతునుండే పన్నాలుగు గ్రామాదుల వారికి అనుకూలము కలుగక పోవుచున్నది. సుమారు 1500 జనులకు తప్పక పడకుండా కూలివాండ్లు చేయుదురు. గనుక ఈ పని ప్రారంభించ వలెనని కలెక్టరుగారిని ప్రార్థించ వలెను.

2. కూలిపనిచేయ శక్తిలేనివారును, గంజి దొడ్డికి పోను అనుకూలము లేనివారును కొందరున్నారు. వీరికిగాను ఫామిన్ రిలీపు చారిటి ఫండులోనుంచి యిచ్చేలాగున ఆ కమిటి వారిని ప్రార్థించ వలెను.

3. డోను గ్రామమున్ను చుట్టు 10 మైళ్ళ లోపలవుండే గ్రామములలో క్షామమువల్ల జనులు బాధపడుతూ వుండియు యిట్టి గ్రామముల రయితులవల్ల సర్కారు శిస్తు 3 కిస్తులకు పైగా వసూలు చేసినారు. రయితులు కొందరు పశువులను, మేతను అమ్మి శిస్తు చెల్లించినారు. నిలువవుండే పయికము చెల్లించను చాలా జనులు శక్తిహీనులై యున్నారు. వీరివల్ల పైకము వసూలు చేయుటకు తహశీల్దార్లవారి ఆఫీసునుంచి డిమాండ్లు వచ్చియున్నవని తెలుస్తూయున్నది.

క్షామబాధ కలిగిన అనేక గ్రామములవారివల్ల సర్కారు శిస్తు వసూలు చేయకుండా నిలిపి యున్నారు. ఈ ప్రాంత్యపు రయితులకు మాత్రము యిట్టి వుర్డరు కలిగివుండును సభికులు విచారపడుతు బాకీవుండే పయికము వసూలు చేయకుండా నిలుపవలెనని కలెక్టరుగారిని వేడుకుంటున్నారు.

4. పశువులకు మేత లేకుండా శ్రమపడి అనేక పశువులు మృతిపొందినవి. వాటి భూమందుల శేషించిన పశువులను, కాపాడలేక హీన క్రయమునకున్ను, వుచితమునకున్ను యిచ్చి వేస్తున్నారు. హీన క్రయమనగా ఒక ఆవును రు. 0-12-0 వెలకు అమ్మినారు.

పశువుల మేత విషయము ఫారెస్టు నిబంధనలు ప్రతికూలముగా నున్నవిగనుక, యీసభికుల అభిప్రాయము యేమనగా:—

(I) అడవులలోనుండే రిజర్వు అన్ రిజర్వు భూములలోని వేప మొదలగు చెట్ల ఆకులను రయితులు వుచితముగాను, నిరాటంకముగాను తెచ్చుకోవడమునకు వుత్తర్వు కావలసి యున్నది.

(II) 1896 సంగరం నవంబరు నెల 12 తేదీగల కలెక్టరుగారి సర్క్యులరులో రిజర్వు కొండలలోనుంచి, గడ్డి తెచ్చుకోవలెనని రిజర్వులోకి బండ్లు పోకూడదని వున్నది.

అందువల్ల రహితులకు చాలా ప్రయాసగా నుంటున్నది. గనుక రిజర్వు కొండలలోకి
బండ్లతోకూడాపోయి గడ్డి తెచ్చుకొనుటకు వుత్తర్వు కావలసియున్నది.

(III) ఈ రెండు సంగతుల గురించి కలెక్టరుగారి దయారసముగల వుత్తర్వు కావలెనని
వేడుకొంటూవున్నారు.

5. సేద్యపు యెద్దులు, మరికొన్ని పశువులు, సొప్ప వీట్లను విక్రయించి సర్కారు పన్ను
చెల్లించినామని డోను గ్రామం పింజరి మ వారిసాబు, మరికొందరు చెప్పినారు. కొచ్చేరువు గ్రామ
ములో కురబ చిక్కుల రంగడు 0·12 0లకు ఒకటివంతున నాలుగు పశువులు అమ్మినాడు.
మరిన్ని డోను గ్రామం కటికి నాగోజి 5 పశువులను రు. 8·0 0లకు, యీడిగె హనుమన్న
7 పశువులను 12 0 0లకు కటికే వాండ్లకు అమ్మినారు. మేత లేకపోవడమువల్ల యిదే ప్రకార
మే అనేకులు అమ్మినారని తెలిసినది.

ప్రేమగా సాకుతూ వాటి పాలు తాగుతూ, వాటివల్ల ఆదాయమును పొందుతూయుండిన
పశువులను వధచేసి విక్రయించే మాదిగ కటికె జాతివారికి విక్రయించి నప్పుడు వారివారి మనస్సుకు
యెంత నొప్పి కలిగి వుండవలెనో, దీనికి సభికులు విశేషము విచారపడుతూ పశువుల మేత విషయ
మై పయిన చెప్పిన ప్రకారము సహాయము కలగ చేయవలెనని పునహా కలెక్టరుగారిని వేడుకుం
టున్నాము.

6. క్షామబాధ తీర్చుకొనుటకు సుమారు నాలుగు మాసముల క్రిందట డోను, కొచ్చెరువు
రహితులు కొచ్చెరువు కాపురస్థులకు జామీను చాలదని తహశీల్‌దార్లవారు గ్రామస్థులకు వ్రాయిం
చిన వుత్తర్వు ఈ దినము అందినదని తెలుస్తున్నది.
మొదలగు జనులు డివిజను ఆఫీసరుగారికి లిఖిత రూపకముగా అప్పు దొరకలేదని అందులో 13

సేద్యము చేయువారికి యిది చాలాముఖ్యమైన కాలముగానున్నది. అప్పు దరఖాస్తులు వచ్చిన
వెంటనే పయిసలు వుత్తర్వు దొరికివుంటె, ఆ రహితులు యితర విధముగా యేర్పాట్లు చేసుకోను
అనుకూలము వుంటూవుండెను. అటు కాకుండా దీర్ఘకాలము గడిపి కొందరికి మాత్రము జామీను
చాలదని జబాబు చెప్పి, మిగత వారికి జబాబు యివ్వకుండా నుండడము వ్యసనకరముగానున్ను, దర
ఖాస్తు దార్లకు నష్టకరముగానున్ను వున్నది. జామీను చాలదని చెప్పను కారణములు లేవని విచా
రణ తనిఖీ జరగలేదని దరఖాస్తుదార్లు చెప్పుచున్నారు. దరఖాస్తు చేసిన కాలమునకున్ను యిప్పటి
కిన్ని కలిగివుండే ధరల భేదములలోనుండే నష్టము యోచనార్హమై యున్నది. ఈ దరఖాస్తుల
విషయము కలెక్టరువారు దయచేసి పునరాలోచన చేసి రహితులకు న్యాయము కలగజేయుదురని
సభికులు వేడుకుంటున్నారు.

7 యీ డోను గ్రామములో.

1 యీడిగె గుడ్డిఫకీరు.
2 టంగుటూరి హుశేన్ సాబు.
3 చనిపోయిన యిండ్ల చంచన్న యొక్క మైనరు కొడుకులు.
4 బోయ రాముడు.

వీరలయొక్క కొట్టములు సుమారు 40 దినముల క్రిందట కాలిపోయినవి. తిరిగి కొట్టములు
వేసుకొనుటకు, కర్రలకు మాఫీ రాదారీలు యిప్పించ వలెనని, గ్రామాధికార్లు తహశీల్ దార్ల
వారికి వ్రాసినారని జబాబు రాలేదని తెలుస్తున్నది. వీరికి కొట్టములు, ధాన్యము, గుడ్డలు, యితర
సామానులు కాలిపోయి వుండడమువల్ల నష్టమున్ను శ్రమమున్ను సంభవించినది. ఇందులో 3వ
నంబరు యిండ్ల చంచన్న యొక్క మైనరు కొడుకులుతప్ప మిగత వారు అనేక విధముల శ్రమతో
ప్రయత్నపడి కొట్టములు వేసికొన్నారు. అయినా యితర అనానుకూలములు వారికి అతిశయము
గా నున్నట్లు తెలుస్తున్నది. బట్టలు యితర అనుకూలములు కలగడానుకు ప్రతి యింటి వారికి
రు. 10·0 0 ఈల ప్రకారము ఫామిన్ రిలీఫు ఛ్యారిటి ఫండు కంపినీవారు దయచేసి యిప్పించ
డము యుక్తమని సభికులు విన్నవించు చున్నారు.

☞ యస్. నీలకంటం పిళ్లై,
ప్రెశిడెంటు,
కర్నూలుజిల్లా రామళ్ళకోట తాలూక డోన్.

Sarada Press,—Bellary.

*When given for copying* ______
*When copied* ______
*When examined* ______
*When signed* ______
} 189 .

READ AGAIN G.O., No. DATED
189 ,

CURRENT No.

ENCLOSURES TO C. No.

ORDER OF GOVERNMENT .. .. .. A A A A A A A

LETTER OF GOVERNMENT.

STATEMENT WITH DITTO.

PAPERS NOT FILED UP, BEING MEANT FOR DESPATCH IN ORIGINAL.

*N.B.*—
A = Copy in full.
B = Not to be copied.
P = Copy abstract only.
Q = Copy heading only